జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 20-9-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 460 పేజీలు: 4 వెల : రూ.7

# ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్‌ను.. దత్తత తీసుకుంటా





✻ కేంద్ర పౌరవిమాన యాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు
✻ హైస్కూల్ ఆకస్మిక సందర్శన
✻ విద్యార్థులతో ముఖాముఖి
✻ వారి సమస్యలు తెలుసుకున్న మంత్రి
✻ ఎంపీ ల్యాడ్స్‌తో నిర్మాణమవుతున్న తిలక్ హాల్ పరిశీలన

**శ్రీకాకుళం, సెప్టెంబరు 19 (వార్త):** శ్రీకాకుళం నగరంలోని ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్‌ను కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శుక్రవారం సందర్శించారు. వాస్త వానికి పాఠశాల పరిధిలో ఎంపీ లాడ్స్ నిధులతో నిర్మాణ దశలో ఉన్న తిలక్ హాల్ పనులను ఆయన పరిశీలించారు. ఎంపీ లాడ్స్ నుండి యాభై లక్షలకు నిధుల కేటాయింపుతో ఈ ఆడిటోరియం నిర్మాణం చేస్తున్నారు. మిగిలిన అవసరమైన నిధులను కూడా సమ కూర్చుకుని త్వరలోనే దానిని ప్రారంభిస్తామని రామ్మోహన్ నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన రామ్మోహన్ నాయుడు.. విద్యా ర్థులతో ముఖాముఖి అయ్యారు. వారి సమ స్యలు అడిగి తెలుసుకున్నారు. తర్వాత వాటి పరిష్కారానికి స్థానిక అధికారులకు ఆదేశాలు అందించారు. సుదీర్ఘ చరిత్ర ఉన్న ఈ పాఠ శాలను తాను దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించారు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. టాయిలెట్స్, సైన్స్ ల్యాబ్, గ్రౌండ్ తదితర సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులతో కలసి కూర్చుని వారి పుస్తకాలను పరిశీలించారు. అద్భుతమైన ఫలితాలు కనబరుస్తున్న విద్యార్థులను అభినందించారు. ఎన్టీఆర్ మున్సిపల్ స్కూల్‌లో చదివిన వారు దేశ, విదేశాల్లో ప్రస్తుతం ఉన్నారని, అంతటి ఘన చరిత్ర ఉన్న పాఠశాల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడి విద్యార్థులు పాఠశాల చరిత్రను తిరగరాసే రీతిలో ఉత్తమ ఫలితాలు కనబరచాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛంద్ర ఉద్యమ స్ఫూర్తితో ప్లాస్టిక్ ఫ్రీ స్కూల్స్ కోసం అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సంయుక్త కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కార్గిల్ పార్కును సుందరీకరిస్తాం

శ్రీకాకుళం నగరంలోని ఎపిహెచ్బి కాలనీ కార్గిల్ పార్క్‌ను శుక్రవారం కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పరిశీలిం చారు. ఈ సందర్భంగా స్థానికులు అక్కడి ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. పార్క్ నిర్వహణ సక్రమంగా లేదని, పార్క్‌లో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్క్ రీడింగ్ రూమ్, వాకింగ్ ట్రాక్ పూర్తిగా నిరుపయోగంగా మారాయని, డ్రైనేజి వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో పార్క్‌లో నీరు నిలిచి ఇబ్బందులు పడుతు న్నామని తెలిపారు. కనీసం చిన్నారులు ఆడుకోవడానికి కూడా అనువుగా లేదని, వర్షాకాలంలో ఇబ్బందులు మరింత రెట్టింపు అవుతాయని అక్కడి పరిస్థితులను మంత్రికి స్థానికులు వివరించారు. స్థానికుల వాదనను విన్న మంత్రి.. పార్క్ సుందరీకరణకు హామీ ఇచ్చారు. సుడా నుండి నిధులు తీసుకుని బ్యూటిఫికేషన్, చిల్డ్రన్ పార్క్, రీడింగ్ రూమ్, కార్గిల్ థీమ్‌తో, జవాన్ బొమ్మలతో కూడిన విగ్రహాలను నెలకొల్పాలని ఆదేశించారు. పదిహేను రోజుల్లోగా ఈ సుందరీకరణకు సంబంధించి డిజైన్లు పూర్తి చెయ్యాలని కోరారు. డ్రైనేజి సమస్యలు, పార్క్‌లో నీరు నిలుస్తున్న చోట మట్టిని నింపే కార్యక్రమాలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ట్రైనీ కలెక్టర్ పృధ్వీ రాజ్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు అరవల రవీంద్ర, కొర్ను నాగార్జున ప్రతాప్, దుంగ భాస్కర్, బస్వా నానీ తదితరులు పాల్గొన్నారు.

Lokesh Nara
@naralokesh
X.com

శ్రీకాకుళం ఏడురోడ్ల కూడలిలో దశాబ్దాల చరిత్ర ఉన్న ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూలుని దత్తత తీసుకున్న కేంద్రమంత్రి @RamMNK గారిని అభినందిస్తున్నాను. కేంద్రమంత్రి గారి లాగే ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, దాతలు, పూర్వవిద్యార్థులు, ఎన్ఆర్ఐలు తమ పరిధిలో పాఠశాలల అభివృద్ధికి చేయూతనందించాలని కోరుతున్నాను. మనమంతా కలిసి ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ తీసుకొచ్చి దేశానికే మన విద్యా వ్యవస్థను ఆదర్శంగా నిలుపుదాం.

5:50 PM · 19/09/25 · 8 Views

### రామ్మోహన్‌ను అభినందించిన లోకేష్

శ్రీకాకుళం నగరంలోని ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్‌ను కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మో హన్‌దత్తత తీసుకున్నారు. రాష్ట్ర విద్యా శాఖామంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికపై దీనిపై స్పందించారు. ఇలాంటి గొప్ప నిర్ణయం తీసుకున్న రామ్మోహన్ నాయుడుకు అభినందనలు తెలియజేశారు. అందరు కూడా రామ్మోహన్ నాయుడులా పాఠశాలలను దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలని కోరారు.

## గుర్తు తెలియని జంతువు దాడిలో దూడ మృతి

**మందస, సెప్టెంబరు 19(వార్త):** గుర్తు జంతువు దాడి కొనసాగుతునే ఉంది. అటవీశాఖ సిబ్బంది వైఫల్యంతో ఉద్దాన ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు. చిరుతపులి అని కొందరు, అడవి పిల్లి అని మరికొందరు చెబుతుండగా.. అటవీశాఖ సిబ్బంది మాత్ర మొద్దు నిద్ర వీడకపోవడంతో ఏ జంతువో..తాము పెంచుకున్న పశువులు దాడి చేసి, చంపేస్తోందో తెలియడంలేదని ఉద్దానవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మందస మండలంలోని లొహరిబంద పంచాయతీ కొత్తపేట గ్రామానికి చెందిన వి.ఆదినారాయణ పెంచుకుంటున్న దూడ (పెయ్యి)ను గుర్తు తెలియని జంతువు దాడి చేసి చంపేసింది. అంతేకాకుండా పెయ్యి శరీరంలోని కొంత భాగాన్ని తినేసింది. ఉద్దానం ప్రజలు తమ పెంపుడు పశువులు జీడి తోటల్లో గల పశువుల శాలలో కడుతుంటారు. రాత్రివేళల్లో కూడా అక్కడనే ఉంచుతుంటారు. గుర్తు తెలియని జంతువు పశువులపై దాడి చేసి చంపేస్తోంది. ఇప్పటికైనా అటవీశాఖాధికారులు స్పందించి న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.



### హైవేలో పకడ్బందీగా పెట్రోలింగ్
# గస్తీ విధులు నిర్వర్తించాలి

✻ 24 గంటలు అప్రమత్తంగా ఉండాలి ✻ జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి
✻ హైవే పెట్రోలింగ్ వాహనాలు తనిఖీ ✻ సిబ్బంది పనితీరుపై ఎస్పీ ఆరా



**శ్రీకాకుళం,సెప్టెంబరు 19 (వార్త):** జాతీయ రహదారి మార్గంలో 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ, పకడ్బందీగా హైవే పెట్రోలింగ్ గస్తీ విధులు నిర్వర్తించాలని హైవే పెట్రోలింగ్ సిబ్బందికి జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి సూచించారు. శ్రీకాకుళం నుంచి కాశీబుగ్గ వరకు జాతీయ రహదారి 16, మార్గమధ్యలో ఉన్న హైవే పెట్రోలింగ్ వాహనాలను శుక్రవారం జిల్లా ఎస్పీ తనిఖీ చేసి సిబ్బంది విధి విధానాలపై ఆరా తీశారు. ఈ క్రమంలో సిబ్బందితో మాట్లాడుతూ నిరంతరం వాహన తనిఖీలు చేస్తూ, అనుమానిత వ్యక్తులను ప్రశ్నిస్తూ ఉండాలన్నారు. హైవేలపై వేగంగా నడిపే వాహనాలు, అనుమానాస్పద వాహనాలు, మద్యం సేవించి డ్రైవింగ్ చేసే వారు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గంజాయి, పశువుల అక్రమ రవాణా చేసే వాహనాలు గుర్తించి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు సమాచారం అందివ్వాలని సూచించారు. ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్న బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో పగటి, రాత్రి పూట విజిబుల్‌గా వేగ నియంత్రణ, ప్రమాద నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డుకు ఇరు వైపుల లారీలు, ఇతర భారీ వాహనాలు పార్కింగ్ లేకుండా చూడాలని, కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలు పార్కింగ్ చేసేలా చూడాలన్నారు. సర్వీస్ రోడ్డు మార్గంలో వాహనాలు రాంగ్ రూట్‌లో వచ్చే వాహనాలు నియంత్రించాలని తెలిపారు. వేకువజామున సమయంలో టోల్ ప్లాజ్, చెక్ పోస్టులు వద్ద వాహన చోదకులకు నిరంతరం ఫేష్ వాష్ కార్యక్రమం జరిపించాలని పేర్కొన్నారు. ప్రమాద నివారణ, సహాయక చర్యల్లో భాగంగా ప్రమాద హెచ్చరిక, మలుపు, అతి వేగ నియంత్రణ సూచిక బోర్డులు, స్టాపర్స్ సోలార్ బ్లింకర్స్ నిర్వహణ సక్రమంగా ఉండేలా హైవే అథారిటీ వారి సమన్వయంతో చర్యలు తీసుకోవాలని హైవే పెట్రోలింగ్ సిబ్బందికి జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేశారు.

## అప్పులపాలై.. ఆత్మహత్య

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 19 (వార్త):** ఇచ్ఛాపురం మున్సిపాల్టీ 17వ వార్డు సంతపేటకు చెందిన క్రరి నాగరాజు(46) అప్పులపాలై శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ ముకుంద రావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. 21 ఏళ్ల కిందట నాగరాజుకి బెల్లుపడ కొండివీధికి చెందిన కృష్ణవేణితో వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులు. ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారం చేసుకునే వాడు. జనసేన కార్యకర్తగా కూడా ఉన్నాడు. నాలుగేళ్ల కిందట రెండు లారీలు ప్రమాదానికి గురై మరమ్మతులకు గురయ్యాయి. మరో లారీని డ్రైవర్‌ను పెట్టుకుని నడిపించుకునేవాడు. వ్యాపారం సక్రమంగా జరగకపోవడంతో ఆర్థికంగా అప్పులపాలయ్యాడు. సుమారు 30లక్షల వరకూ అప్పులపాలైనట్టు సమాచారం. భార్య కృష్ణవేణి డ్వాక్రా సభ్యురాలు. ఆమె తన గ్రూపు నుంచి రూ.ఆరు లక్షల వరకూ రుణం తీసుకుంది. ఆ రుణం సక్రమంగా తీర్చడంలోనూ నాగరాజు విఫలమయ్యాడు. రోజురోజుకూ అప్పుల భారం పెరగడంతో ఏం చేయాలో తెలియక నాగరాజు శుక్రవారం ఉదయం ఇంటిలోని మేడపై గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నాగరాజు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ముకుందరావు తెలిపారు.

## చికిత్స పొందుతూ వివాహిత మృతి

**పలాస, సెప్టెంబరు 19 (వార్త):** భర్తతో విభేదాల కారణంగా కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్ వద్ద గురువారం పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నం చేసిన వివాహిత రూపవతి చికిత్స పొందుతూ అదేరోజు రాత్రి మృతి చెందింది. ఈవిషయాన్ని సీఐ పి.సూర్యనారాయణ శుక్రవారం తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. గొల్లమాకనపల్లి గ్రామానికి చెందిన రూపవతికి మందస మండలం లింబుగాం గ్రామానికి చెందిన భాను తేజతో రెండున్నరేళ్ల కిందట వివాహం జరిగింది. భర్తతో పాటు అత్తమామలు వేధిస్తున్నారని కాశీబుగ్గ పోలీసులకు గురువారం రూపవతి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పోలీసులు ఆమె భర్తతో మాట్లడగా కేసు పెట్టుకుంటే పెట్టుకోండని చెప్పడంతో భర్త తనకు దూరమవుతాడన్న బాధతో రూపవతి బజారుకు వెళ్లి పురుగుల మందుకొనుగోలు చేసి తాగేసింది. ఆమెను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. ఆమె కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టే సీఐ తెలిపారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## రిటైర్డు ఉపాధ్యాయులకు సన్మానం

**జి.సిగడాం, సెప్టెంబరు 19(వార్త):** సంతవురిటి, పాలఖండ్యాం, మెట్టవలస గ్రామాల్లోని విశ్రాంత అధ్యాపకులకు బీజేపీ మండల అధ్యక్షులు పైల విష్ణుమూర్తి ఆధ్వర్యంలో సన్మానం జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అన్ని రంగాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బూరాడ వెంకటరమణ, బాల బొమ్మ వెంకటేశ్వరరావు, బీజేపీ జిల్లా కార్యదర్శి వర్జపర్తి రఘురాం, జిల్లా సభ్యులు సాకేటి నాగ రాజు, పలిశెట్టి సూర్యనారాయణ, సర్పంచ్ ప్రతినిధి ముద్దాడ గౌరీశంకరరావు, ముద్దాడ త్రినాథ రావు, అపన్న, మీసాల రామకృష్ణ, ఎస్.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.



# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

**-జీవో నెంబర్ 77 రద్దు చేయాలి**

**-విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం**

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కె.సాయికుమార్**

**పలాస, సెప్టెంబరు 19(వార్త):** పెండింగ్‌లో ఉన్న రూ.6400 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కె.సాయికుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం వారు కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను వెంటనే రద్దు చేయాలని, మెడికల్ కాలేజీలు కార్పొరేట్ వ్యక్తులకు లీజుకి ఇవ్వడాన్ని తక్షణమే విరమించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సోమేశ్, రవికుమార్, కిరణ్ రాజు పాల్గొన్నారు.




# ప్రజారోగ్య పరిరక్షణ పంచాయతీ కార్యదర్శుల కర్తవ్యం



**జి.సిగడాం, సెప్టెంబరు 19(వార్త):**ప్రజారోగ్య పరిరక్షణ పంచాయతీ కార్యదర్శుల ప్రధాన కర్తవ్య మని, మరింత బాధ్యతతో విధులు నిర్వహించాలని డీఎల్‌పీవో గోపి బాల అన్నారు. శుక్రవారం మండల కార్యాలయంలో ఎంపీడీవో జి.రామకృష్ణారావు ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా డీఎల్‌పీవో స్వమిత్వ, శానిటేషన్, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్వహణ, పన్ను వసూళ్లు తది తర అంశాలపై సమీక్షించారు. గ్రామాల్లో వీధి దీపాల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించాలని, అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవా లని సూచించారు. మండల పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడు తులసీప్రసాద్ సాహు, వడగ గౌరీశంకరరావు, వెంకటనాయుడు, రాజా రమేష్, రాజశేఖర్, ఝాన్సీ, హిమబిందు, చైతన్యకుమారి, వీఆర్వో భూపతి నర్సింగరావు, రాజశేఖర్, ఎరకయ్య, పొట్నూరు జగన్నాథం, మాచర్ల గోపాల్, పిట్టా హేమంత్‌కుమార్ పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**మందస, సెప్టెంబరు 19(వార్త):** ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన గున్న రాజు, వమ్మరవెల్లి మోతీలాల్, ప్రధానోపాధ్యాయునిగా పదోన్నతి పొందిన మార్పు చక్రధర్‌కు బాలిగాం గ్రామంలో పౌర సన్మానం ఘనంగా జరిగింది. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం అనేది చాలా గొప్ప విషయమని వక్తలు అన్నారు. కార్యక్రమంలో బాలిగాం గ్రామ ఉపాధ్యాయ సంఘం, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.



# జాబ్‌మేళాలో 112 మంది ఎంపిక



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 19(వార్త):** స్థానిక స్వర్ణభారతి డిగ్రీ కాలేజీలో శుక్ర వారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ మేళాకు నిరుద్యోగ యువతీ యువకుల నుండి విశేష స్పందన లభించింది. ముఖ్యఅతిథి, స్వర్ణభారతి విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యత మెరుగు పరుచుకోవాలని తెలిపారు. ఈ మేళాకు సుమారు 320 మంది పాల్గొనగా 112 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో ఇన్‌చార్జిలు, కోఆర్డినేటర్స్ సీహెచ్ రాము, మహేశ్వరి, నీలిమ, స్వర్ణభారతి డిగ్రీ, జూనియర్, స్కూల్ ప్రిన్సిపాల్స్ కె.సందీప్, జె.జయప్రకాష్, శ్రీనివాస్, కంపెనీ ప్రతినిధులు అజయ్ విష్ణు, రాజేశ్, సాగర్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ మంత్రి శివాజీ పరామర్శ

**మందస, సెప్టెంబరు 19(వార్త):**చికిడిగాం, కురడాలు, మొగిలిపాడు, బాలిగాం, లింబుగాం గ్రామాలకు చెందిన పలువురు మరణించారు. మృతుల కుటుంబాలకు మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ పరామర్శించారు. మందస మండలంలోని హంసరాళి పంచాయతీ చికిడిగాం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ డుంకురు తిరుపతిరావు మాతృమూర్తి డుంకురు జెమ్మ, సోదరుని కుమారుడు డుంకురు బాబురావు, కురడాలు గ్రామానికి చెందిన విద్యుత్ షాక్ తో మరణించిన సీర రమేష్, మొగిలిపాడు గ్రామానికి చెందిన గ్రామపెద్ద బొడ్డు వాసు మాతృమూర్తి బొడ్డు మహలక్ష్మి, బాలిగాం గ్రామానికి చెందిన బెరమల ఢిల్లీరావు, లింబుగాం గ్రామానికి చెందిన పులారి మాధవరావు కుటుంబాలను శివాజీ పరామర్శించి, మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఆయనతో పాటు టీడీపీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, జిల్లా అధికార ప్రతినిధి దాసరి తాతారావు, బాలిగాం, మందస పీఏసీస్ చైర్మన్లు లబ్బ రుద్రయ్య, తమిరి భాస్కరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రట్టి లింగ రాజు, పార్టీ నాయకులు రాజాన మహేశ్, ముడిమించి నవీన్ కుమార్, సాలీన మాధవరావు, గుంట నారాయణరావు, మెట్ట మహేశ్, గార కృష్ణారావు, కొర్నాన నాగేశ్వరరావు, మంగుళపాత్రో, సంతు గౌడ, ముంజేటి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఆటలు పోటీలకు విద్యార్థులు ఎంపిక

**వీరఘట్టం, సెప్టెంబరు 19(వార్త):** జిల్లా స్థాయి ఆటల పోటీలకు స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి పలువురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సొంబర శుక్రవారం విలేకరులు తెలిపారు. ఇందులో కోకో సీనియర్స్ జూనియర్స్ విభాగం నుండి నలుగురు విద్యార్థులు, కబాడీ సీనియర్ జూనియర్స్ విభాగం నుండి నలుగురు, వాలీబాల్ సీనియర్ విభాగం నుండి ఒకరు , క్రికెట్ టికెట్టు 9 మంది, స్విమ్మింగ్ 5 గురు, అథ్లెటిక్స్ ఒక విద్యార్థి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు బి సోంబర, వ్యాయామ ఉపాధ్యాయుని పి కృష్ణకుమారి, అన్ను వెంకటరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

## పల్లెలు ప్రశాంతతకు నిలయాలు

**మందస, సెప్టెంబరు 19(వార్త):** గ్రామాలు ప్రశాంతతకు నిలయాలని, అదే పద్ధతి కొనసాగాలని మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ అన్నారు. సిద్దిగాంలో గ్రామంలో పల్లెనిద్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాంతి, భద్రతలను కాపాడడానికే పోలీస్ వ్యవస్థ ఉందన్నారు. కక్షలు, కార్పణ్యాల మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రాథమిక పాఠశాలలకు ఎఫ్‌ఎల్‌ఎన్ కిట్లు

**సారవకోట, సెప్టెంబరు 19(వార్త):** సారవకోట మండలంలోని ప్రాథమిక పాఠశాలలకు ఎఫ్ఎల్ఎన్ కిట్లు మంజూరైనట్లు అలుదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం రామారావు తెలిపారు. శుక్రవారం ఆయన అలుదు పాఠశాల క్లస్టర్ పరిధిలో ఉన్న ప్రాథమిక పాఠశాలలకు ఈ కిట్లు అందజేశారు. విద్యార్థులకు ఆట, పాటలతో కూడిన విద్య, రంగులు గుర్తించడం, అంకెలు గుర్తించడం కోసం ఈ కిట్లు ఉపయోగపడతాయన్నారు.

## సత్యవరం విద్యార్థులకు అభినందన



**నరసన్నపేట, సెప్టెంబరు 19(వార్త):** సత్యవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయురాలు వకుల్ రత్నమాల ఆధ్వర్యంలో అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ ఆరంగి మురళి, ఎంఈవో పేడాడ దాలినాయుడు హాజరయ్యారు. విజయవాడ లోని ఓ కాలేజీలో ఈనెల 13, 14 తేదీల్లో జరిగిన గట్కా చాంపియన్‌షిప్ గెలు పొందిన విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయులు కేశవరావు, లక్ష్మణరావు, తిరుమల రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## జమ్ములో ప్రత్యేక వైద్య శిబిరం



**నరసన్నపేట, సెప్టెంబరు 19(వార్త):** జమ్ము పంచాయతీలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ అవగాహన ర్యాలీ, వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. మహిళల ఆరోగ్యం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రక్తహీనతతో ఏర్పడే నష్టాలపై అవగాహన కల్పించారు. మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. మాకివలస పీహెచ్‌సీ వైద్యులు శిరీష, విజయ్‌కుమార్, ఆయుష్ వైద్యురాలు సీతామహాలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఆర్సీకి చేరుకున్న సైన్స్, గణితం కిట్లు



**నరసన్నపేట, సెప్టెంబరు 19(వార్త):** నరసన్నపేట ఎంఈవో కార్యాలయానికి శు క్రవారం సైన్స్ ప్రయోగశాలకు సం బంధించిన కిట్లు చేరుకున్నాయని ఎంఈఓలు పేడాడ దాలినాయుడు, ఉప్పాడ శాంతారావు తెలిపారు. నరసన్న పేట బోర్డు, ఉర్లాం, సత్యవరం, బొరిగివలస, కంబకాయ, మడపాం, 9 యూపీ పాఠశాలలకు సంబంధించిన సైన్స్ కిట్లు వచ్చాయన్నారు. వీటిని పాఠశాలలకు పంపిస్తామన్నారు. వీరి వెంట సీఆర్ఎంటీలు, ఎంఆర్సీ సిబ్బంది ఉన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**సరుబుజ్జిలి, సెప్టెంబరు 19(వార్త):** సరుబుజ్జిలిలో పశు సంవర్ధక శాఖ ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ రోణంకి ఆనందరావు ఆధ్వర్యంలో శుక్రవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్ర మంలో పశువైద్య సిబ్బంది తమ్మినేని ప్రతాప్, వెన్నెలవలస, ఎచ్చెర్ల పశువైద్య డిప్లొమా విద్యార్థులు, ఎండ రామారావు, గ్రామ పెద్దలు బెండి శ్రీనివాసరావు, కూన రమణ, పాతిన శ్రీనివాసరావు, చింతాడ తేజ, ధనుంజయ, పాడి రైతులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## పాఠశాలకు కంప్యూటర్ సర్పంచ్ వితరణ

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 19(వార్త):** మండపల్లి సర్పంచ్ పిట్ట శశిరేఖ రూ.20 వేల కంప్యూటర్‌ను ఆ గ్రామ జిల్లా పరిషత్తు హైస్కూల్‌కు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు టి.భార్గవి, ఉపాధ్యాయులు మహేశ్వరి, వాసంతి పట్నాయక్, కవి రాజ్‌రెడ్డి, ఉమాశంకర్, అమూల్య, మురళి పాండా, లలిత, రీనాదేవి, శ్రీనివాస్, గ్రామ పెద్దలు పాతిర్ల వెంకటేష్, తుంబ బేహెరా, జగన్ తదితరులు పాల్గొన్నారు.





## నరసన్నపేటలో అక్షర ఆంధ్ర ట్రైనింగ్

**నరసన్నపేట, సెప్టెంబరు 19(వార్త):** నరసన్నపేట మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఎన్ఆర్ఆజీఎస్ ఆధ్వర్యంలో అక్షర ఆంధ్ర ట్రైనింగ్ ప్రోగ్రాంని ఎస్‌హెచ్‌జీ గ్రూప్ సభ్యులకు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్పీలు సుధీర్, శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న నిరక్షరాస్యులుకు ప్రభుత్వం శిక్షణ ఇచ్చి, అక్షరాస్యత శాతాన్ని పెంచుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## గంజాయితో ఒకరి అరెస్టు

**నరసన్నపేట, సెప్టెంబరు 19(వార్త):** గంజాయి రవాణా చేస్తున్న ఒకరిని నరసన్నపేట పోలీసులు అరెస్టు చేశారు. మడపాం టోల్ ప్లాజా వద్ద గురువారం రాత్రి పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఓ ప్రైవేటు ట్రావెల్ బస్సును ఆపి పరిశీలించగా ప్రయాణికుడి బ్యాగ్లో 120 గ్రాముల గంజాయి లభ్యమైంది. నిందితుడు కైలాస్ బెహరా ఒడిశా నుంచి విశాఖకు గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నామని ఎస్ఐ భీమశంకరరావు తెలిపారు.

## కొండపోలవలస పాఠశాలను పరిశీలించిన ఎంఈఓ



**జలుమూరు, సెప్టెంబరు 19(వార్త):** కొండపోలవలస ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎంఈవో-2 ఎం.వరప్రసాదరావు శుక్రవారం పరిశీలించారు. ఐదవ తరగతి విద్యార్థుల వర్క్ బుక్కులను, హెూంవర్క్‌ను తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. ప్రతిరోజు తప్పనిసరిగా డిక్టేషన్ అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయా లని ఉపాధ్యాయుడిని ఆదేశించారు.

## రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

**జలుమూరు, సెప్టెంబరు 19 (వార్త):** తిలారు రైల్వే స్టేషన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందా డని రైల్వే పోలీస్ హెచ్‌సీ మధు సూదనరావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఈ మృతదేహాన్ని స్థాని కులు గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారం అందించారన్నారు. మృతదేహం వివరాలు తెలిసిన వారు తమకు సమాచారం అందించాలని కోరారు.



## బహిరంగ ప్రదేశాల్లో చెత్త సేకరణ

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 19(వార్త):**"స్వచ్ఛత హి సేవా(స్వచ్ఛోత్సవం)" కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రమేష్ సమక్షంలో పట్టణ పరిధిలో గల పబ్లిక్ ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో చెత్తను తొలగించారు. శనివారం హాస్పిటల్ రోడ్డు, బాలికోన్నత పాఠశాల వద్ద అక్షర ఆంధ్రా - ఉల్లాస్ శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు.




# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**-ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి**

**పలాస, సెప్టెంబరు 19(వార్త):** ప్రజా ఫిర్యాదులను పరిశీలించి వెంటనే పరిష్క రించాలని ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన కాశీబుగ్గ పోలీసుస్టేషన్ ఆవరణలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీల సత్వర పరిష్కారానికి పోలీసు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. ఈ వినతుల్లో పౌర సంబంధాలు, కుటుంబ, ఆస్తి గొడవలు, మోసపూరితమైన ఇతరత్రా అంశాలపై ఉన్నాయని ఎస్పీ తెలిపారు.



# మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి




**-ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటలక్ష్మి**

**పలాస, సెప్టెంబరు 19(వార్త):** ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించాలని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె వెంకటలక్ష్మి అన్నారు. శుక్రవారం డిగ్రీ కళాశాలలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఉద్యానవన మొక్కల ప్రదర్శన, ఎరువుల తయారీపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.మధు, వైస్ ప్రిన్సిపాల్ ఎల్ గణపతి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ పి.వెంకటరమణ, సైన్స్ విభాగ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్‌పట్నాయక్, లైబ్రేరియన్ బి.నరసింహులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలకు చిన్నబాడాం విద్యార్థులు




**పలాస, సెప్టెంబరు 19(వార్త):** పలాసలో జరిగిన డివిజన్ స్థాయి పోటీల్లో చిన్నబడాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కీర్తన అండర్-14 కబడ్డీ, పావని అండర్-17 ఖోఖో, ప్రణీత్ అథ్లెటిక్స్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరి ఎంపికపై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్.ఉషారాణి, వ్యాయామ ఉపాధ్యాయురాలు టి.గీత హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను ఉపాధ్యాయులు జగదీశ్వర్‌రావు, గోవిందరాజులు, షణ్ముఖరావు, నగేష్, మన్మధరావు ఉమా మహేశ్వరరావు, నిర్మల, జయలక్ష్మి, గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనేల గోపాల్, పాఠశాల సిబ్బంది తదితరులు అభినందించారు.

## లింగాలవలసలో ఆరోగ్య శిబిరం

**జలుమూరు, సెప్టెంబరు 19 (వార్త):** జలుమూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎం. సంధ్యారాణి ఆధ్వర్యంలో శుక్రవారం స్వస్థ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమం లింగాలవలసలో జరిగింది. వైద్య శిబిరం నిర్వహించారు. రక్తహీనత, క్షయ పరీక్షలు గర్భిణీ స్త్రీలకు ప్రసూతి పరీక్షలు జరిపారు. పిల్లలకు టీకాలు వేశారు. ప్రధానమంత్రి మాతృ వందన యోజన ప్రత్యేక నమోదు చేశారు. సీహెచ్‌వో, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఏడీఆర్ఎంకి ఘన స్వాగతం పలికిన జీఎంఈ కాలనీ వాసులు



**పలాస, సెప్టెంబరు 19(వార్త):** విశాఖ ఏడీఆర్ఎంగా పదోన్నతి పొంది పలాస చేరుకున్న కుందు రామారావుకు జీఎంఈ కాలనీ వాసులు శుక్రవారం పలాస రైల్వే స్టేషన్ వద్ద ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వానం పలికారు. ఆయన తమ కాలనీలో నివాసం ఉంటుండడంతో కాలనీవాసులు, అభిమానులు గ్రామస్తులు ఆయనను అభినందించారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## వనజీవి పద్మనాభచారి ఆకస్మిక మృతి

**పలాస, సెప్టెంబరు 19(వార్త):** ప్రకృతి ప్రేమికునిగా అంతర్జాతీయ ఖ్యాతి పొందిన కొత్తపల్లి పద్మనాభచారి (చిన్నాచారి) (59) గురువారం రాత్రి 11 గంటలకు గుండెపోటుతో మృతి చెందారు. ఈయన విశ్వ బ్రాహ్మణ సంఘ నాయకుడిగా అనేక సంఘాల ప్రతినిధిగా లలిత కళారంజని గౌరవ అధ్యక్షుడిగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఆయనకు భార్య ఇందిర, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన స్వగ్రామం లొద్దభద్రలో శుక్రవారం సాయంత్రం అంత్యక్రియలు చేశారు. మాజీ మంత్రి అప్పలరాజు. ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబూరావు, లలిత కళారంజని అధ్యక్ష, కార్యదర్శులు మల్ల కామేశ్వరరావు, శివజ్యోతి, సంస్థ వ్యవస్థాపకులు కోశాధికారి పెంట ఓం ప్రకాష్, మాజీ ఎంపీపీ కొయ్య శ్రీనివాస్ రెడ్డి, విశ్వబ్రాహ్మణ సంఘ స్వర్ణకార సంఘ పలువురు నాయకులు అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు.

# డ్వాక్రా సభ్యులు అక్షరాస్యురాలై ఉండాలి

### మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు

**పలాస, సెప్టెంబరు 19(వార్త):** స్వయం సహాయక సంఘాల సభ్యురాలు అక్షరాస్యులుగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పొదుపు సంఘాల ఆర్పీలు, వాలంటరీ టీచర్లకు శిక్షణా కార్యక్రమాన్ని కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ పరిధిలో సుమారు 5,000 మందిని అక్షరాస్యులుగా చేయాలని ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేశామన్నారు. కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, ఆర్పీలు, సిఎల్ఆర్పిలు పాల్గొన్నారు.




# సీఐటీయూలోకి నరసన్నపేట ప్రభుత్వ ఆస్పత్రి కాంట్రాక్టు ఉద్యోగులు



**నరసన్నపేట, సెప్టెంబరు 19(వార్త):** నరసన్నపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో పనిచేస్తున్న థర్డ్ పార్టీ కాంట్రాక్టు ఉద్యోగులు సీఐటీయూ నాయకత్వంలో ఎ.పి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్‌లో చేరారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఆర్.సురేష్‌బాబు, శ్రీకాకుళం జిజిహెచ్ కాంట్రాక్టు, ఔట్ సోర్స్‌వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మామిడి సూర్యనారాయణ, కార్యదర్శి జేవీ రమణ పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**కోటబొమ్మాళి, సెప్టెంబరు 19 (వార్త):** పాకివలస, మెండపేట, పొన్నాడపేట, సాలిపేట, మామిడివానిపేట, గురువెల్లిపేట, కిష్టుపురం, తర్లిపేట, కొత్తపల్లి గ్రామా ల్లో శుక్రవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. పశు వైద్యాధికారులు లఖినేని కిరణ్‌కుమార్, మెండ ప్రజ్ఞ చైతన్య ఆధ్వర్యంలో చౌదరి కొత్తూరు, హరిశ్చంద్రపురం, దంత, వెంకన్నపేట, బడ్డిపేట, చలమయ్యపేట గ్రామాల్లో 612 పశువులకు ఉచిత టీకాలు వేశారు.

## ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**వీరఘట్టం సెప్టెంబరు 19 (వార్త):** ప్రభుత్వం ఏర్పాటు చేసే ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు సమవర్ధక అధికారి ఎస్. మన్మధరావు రైతులకు పిలుపునిచ్చారు .శుక్రవారం మండలంలోని రేగులపాడు గ్రామంలో మండల పశుసంవర్ధక అధికారి డాక్టర్ చైతన్య శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశుపవర్ధక వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. .ఈ పశువైద్య శిబిరంలో భాగంగా గ్రామంలో పశువులకు గర్భకోశ వ్యాధులకి, ఎదకు రాని పశువులకు చికిత్సలు నిర్వహించారు అలాగే. పశువులకు ఉచితంగా గాలికుంటూ వ్యాధి టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం డి యు డి ఏ ఎగ్జిక్యూటివ్ అధికారి డాక్టర్ సిహెచ్ సత్య ప్రకాష్ పాలకొండ ఏడి డాక్టర్ పి మాణిక్యరావు వీరఘట్టం పశుసంవర్ధక అధికారి డాక్టర్ పి చైతన్య శంకర్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

## రేగులపాడు వద్ద ఆఫ్‌షోర్ ప్రాజెక్టు పనులు జరిపించాలి

### అసెంబ్లీలో రైతుల సమస్యలు ప్రస్తావించిన ఎమ్మెల్యే శిరీష




**పలాస, సెప్టెంబర్ 19 (వార్త):** పలాస నియోజకవర్గ పరిధిలో ఉన్న రైతులకు వంశధార జలాలు అందడం లేదని ఎమ్మెల్యే గౌతు శిరీష శుక్రవారం అసెంబ్లీలో ప్రస్తావించారు. వంశధార ఎడమ కాలువ పనులతో పాటు షట్టర్లు పూర్తిగా మరమ్మతులు చేస్తే పలాస శివారు రైతులకు సాగునీరు అందుతుందని గుర్తు చేశారు. గత అసెంబ్లీ సమావేశాల్లో ఆఫ్షోర్ రిజర్వాయర్ పనులకు నిధులు కేటాయించినా టెండర్లకు పిలవకపోవడంతో నేటికీ పనులు ముందుకు సాగడం లేదన్నారు. ఎడమ కాలువ ద్వారా శివాల ప్రాంతాలకు సాగునీరు అందించాలని కోరారు. ఎన్నికల హామీలలో శివరా ప్రాంతాలకు వంశిధార ఎడమ కాలువ ద్వారా నీరు అందిస్తామని మాటిచ్చానని, టెక్కలి, నందిగాం, పలాస మండలాలకు ఎంతగానో ఉపయోగపడతాయని, కాలువలు పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేపట్టవలసింది అన్నారు.

## గ్రామాల్లో వంశధార సాగునీరు సాధన కమిటీ పర్యటన

**మందస, సెప్టెంబరు 19(వార్త):** మందస మండలంలోని పలు గ్రామాల్లో వంశధార సాగునీరు సాధన కమిటీ నాయకులు పర్యటించారు. డబారు, పుచ్చపాడు, పితాతొలి, బైరిసారంగపురం, రాధాకృష్ణపురం రైతులతో పోస్ట్ కార్డు ఉద్యమం, పంచాయతీ తీర్మానాలు, గ్రామ కమిటీలు పూర్తి చేయాలని రైతులతో చర్చించారు. కార్యక్రమంలో వంశధార సాగునీరు సాధన కమిటీ అధ్యక్షుడు మార్పు మన్మధరావు, కొర్ల హేమారావుచౌదరి, నల్ల హడ్డి, దుంపల వైకుంఠరావు, కొవ్వూరు దశరధి, ఎ.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ పరీక్షకు శిక్షణ



**జలుమూరు, సెప్టెంబరు 19 (వార్త):** జలుమూరు ఆదర్శ పాఠశాలలో నవోదయ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. గురువారం ఆ పాఠశాలకు వెళ్లిన ఎంఈఓ బమ్మిడి మాధవరావు విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. పలు ప్రశ్నలను అడిగి సమాదానాలు రాబ ట్టారు. శిక్షణ తరగుతులను సక్రమంగా నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను అభినం దించారు. తర్ఫీదును విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు.



## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ తగదు

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 19(వార్త):** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ తగదని వైస్సార్సీపీ నియోజకవర్గ యువత అధ్యక్షుడు నర్తు ప్రేమ్ కుమార్ యాదవ్ అన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శుక్రవారం పార్వతీపురంలో జరిగిన నిరసన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి, దుంపల రామారావు, జగదీష్, సిసింద్రీ ప్రవీణ్ పాల్గొన్నారు.

## రైలు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

**కోటబొమ్మాళి, సెప్టెంబరు 19 (వార్త):** హరిశ్చంద్రపురం రైల్వేస్టేషన్‌లో శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తి రైలు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడి వయస్సు 50 సంవత్సరాలు ఉంటుందని, ఎడమ కాలు పాదంకి బ్యాండేజ్ కట్టు ఉందని, చేతి కర్ర, మెడలో తాయత్తు ఉన్నాయని, తెలుపు, నీలం రంగు గడులు కలిగిన తువ్వాలు, నలుపు తెలుపు గీతలు కలిగిన లుంగీ, తెలుపు రంగు బనియన్ ధరించి ఉన్నాడని పలాస జీఆర్పీ ఎం.సోమేశ్వరరావు తెలిపారు. మృతదేహం వివరాలు తెలిస్తే 9492250069 నెంబర్‌కు సంప్రదించాలని ఆయన సూచించారు.



## తల్లిదండ్రుల ప్రోత్సాహం అవసరం

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 19(వార్త):** తల్లిదండ్రులు ప్రోత్సాహం ఉంటే విద్యార్థులు విద్యలో మరింతగా రాణిస్తారని జ్ఞానభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ సెక్రటరీ సీఈవో జోహార్‌ఖాన్ అన్నారు. పాఠశాలలో 9,10, 11, 12 తరగతుల విద్యార్థుల తల్లితండ్రులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐబి పండ, ప్రధానోపాధ్యాయురాలు రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ అలీమ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.




## రక్తహీనత నివారణకు కృషి చేయాలి



**జలుమూరు, సెప్టెంబరు 19 (వార్త):** బాలికల్లో రక్తహీనత నివారణకు కృషి చేయాలని జలుమూరు పీహెచ్‌సీ వైద్యులు సంధ్య సూచించారు. గురువారం తల్తరియా సచివాలయం పరిధిలో పోషణ మహా, స్వస్థ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల్లో రక్తహీనత నివారణకు ఐరన్ కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. ఆమె వెంట అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సీతారత్నం ఉన్నారు. గర్భిణుల్లో రక్తహీనత నివారించాలని సైరిగాం పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ ఎం. హేమలత సూచించారు. శుక్రవారం గొటివాడ ప్రాథమిక పాఠశాల ఆవరణలో 8వ పోషణ మహా, స్వస్థ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణుల్లో రక్తహీనత నివారణకు తాజా ఆకుకూరలు, పండ్లు, విటమిన్లుతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సుందరరావుకు ఘన సన్మానం

మందస, సెప్టెంబరు 19(వార్త): దున్నవూరు పంచాయతీ, గెడ్డవూరులో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న భేతాళపురం గ్రామానికి చెందిన ఉత్తమ ఉపాధ్యా అవార్డు గ్రహీత కర్రి సుందరరావును శుక్రవారం ఆ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన యూనివర్సిటీ బోర్డు మాజీ మెంబర్ బత్తిని లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా చేరినప్పటి నుంచి తమ గ్రామ విద్యాభివృద్ధి కోసం, సమజాభివృద్ధి కోసం చాలా కృషి చేసిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కర్రి సుందరరావును ఘనంగా సన్మానించడానికి చాలా గర్వపడుతున్నామ న్నారు. వృత్తిరీత్యా ఉపాధ్యాయుడిగా పని చేసిన ప్రతీ గ్రామంలో ఉన్న పెద్దలను మోటివేట్ చేస్తూ విద్యపై అవగాహన కల్పించి, ఆ గ్రామ కమిటీలు ద్వారా సన్మానాలు పొందిన వ్యక్తి అన్నారు. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ద్వారా ప్రభుత్వ స్కూల్లో క్విజ్ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, ఉద్ధానంలోని టీచర్లుని ఇన్స్ప్రెషన్ తీసుకోవడం చాలా గర్వకారణమన్నారు. పురస్కారాన్ని గ్రామానికి చెందిన కర్రి సుందరరావు ఎంపిక చేసిన ఎంఈఓ లక్ష్మణరావు, ఇతర అధికారులకి మా గ్రామ ప్రజలు తరపున ప్రత్యేక ధన్యవాదాలు



తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎం.లక్ష్మణరావు, ఎంఈఓ భాస్కరరావు, గెడ్డవూరు ప్రధానోపాధ్యాయుడు పులారి నరసింహ మూర్తి, ఎస్ఎంసి చైర్మన్ వంక బోజురాజు, ఏ.పీ.టి.ఎఫ్, యూ.టీ.ఎఫ్, పి.ఆర్.టీ.యూ సంఘ నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546